ప్రజాశక్తి
ఆదివారం 18 ఆగస్టు, 2024



వాణికి 41ఎ నోటీసు జారీ

వాణితో మాట్లాడుతున్న పోలీసు

టెక్కలి రూరల్ : ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ భార్య దువ్వాడ వాణికి టెక్కలి పోలీసులు శనివారం 41ఎ నోటీసును జారీ చేశారు. ఈ మేరకు శ్రీనివాస్ నివాసం ఆవరణలో నిరసన తెలుపుతున్న వాణికి నోటీసులు అందజేసేందుకు పోలీసులు వెళ్లారు. అయితే తానే స్వయంగా పోలీస్‌స్టేషన్ వచ్చి నోటీసులు తీసుకుంటానని వాణి పోలీసులకు వివారించారు. ఎమ్మెల్సీ వాదంలో వాణిపై కేసు నమోదైన విషయం పాఠకులకు విధితమే. ముగ్గురు ఎస్ఐలు ఎఎస్ఐలు 20 మందితో సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. శనివారం నుంచి ఇద్దరు కానిస్టేబుళ్లతో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

మందస : మానవహారం నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కలకత్తాలోని ఆర్‌జి ఖర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఈ నెల 8న చోటు చేసుకున్న పిజి ద్వితీయ సంవత్సరం చదివిన డాక్టర్ మౌమితా దేబనత్‌పై అత్యాచార, హత్య ఘటనపై జిల్లా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. శ్రీకాకుళంలోని బోధనాసుపత్రి వద్ద జూనియర్ డాక్టర్లు ధర్నా చేపట్టారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ సర్వజనాసుపత్రి వద్ద రిమ్స్ అవుట్, సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు ఉదయం 6 నుంచి ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలోని అన్ని ఆస్పత్రుల్లో ఓపిలను నిలుపుదల చేశారు. కొన్ని ఆస్పత్రుల ఎదుట బోర్డులను ఏర్పాటు చేశారు. జిల్లా సర్వజనాసత్రితో పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వం, ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలను నిలుపుదల చేశారు. గేట్లు మూసివేసి ఓపి కోసం వచ్చే రోగులను ఆస్పత్రుల్లోకి అనుమతించకుండా బయట నుంచే పంపించేశారు.

పలాస : మానవహారం నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు

హత్యాచార ఘటనపై

వైద్యాగ్రహం

- పలు సంఘాల ఆందోళన, మద్దతు
- జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్పత్రుల్లో నిలిచిన వైద్యసేవలు
- వైద్యుల రక్షణకు చట్టం చేయాలని డిమాండ్

ప్రజాశక్తి- శ్రీకాకుళం

పశ్చిమ బెంగాల్‌లో కలకత్తా ఆర్‌జిగర్ ఆస్పత్రిలో మెడికోపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని రిమ్స్ కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేశారు. శనివారం జిల్లా సర్వజనాస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ శానిటేషన్, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్, సెక్యూరిటీ సిబ్బంది పోర్టికో నుంచి మెయిన్ గేట్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం జూనియర్ డాక్టర్స్ చేపడుతున్న సమ్మెకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికో కుటుంబానికి సత్వరమే న్యాయం చేయాలన్నారు. వారం రోజులు గడుస్తున్న కేసులో ఏమాత్రం పురోగతిలేదని, దీనిపై కేంద్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఉపశమన చర్యలు కాకుండా, చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఆస్పత్రిల్లో పూర్తిస్థాయిలో భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో రిమ్స్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు బి.మురళి, సిఐటియు టౌన్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, రిమ్స్ నాయకులు కె.రవి, సంతు, రోజా, డి.ఎర్రప్పుడు, ఎ.గణేష్, టి.కుమారి, ఎ.సావిత్రి, జి.కృష్ణవేణి, ఎన్.దమయంతి, బి.శ్రీను, ఎస్.రాజేంద్ర పాల్గొన్నారు.

శ్రీకాకుళం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఆధ్వర్యాన వండాన సిమ్మన్న క్లినిక్ వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు వండాన సిమ్మన్న, కార్యదర్శి నక్క లక్ష్మీనారాయణ, ట్రెజరర్ జనార్ధనరావు, జాయింట్ సెక్రెటరీ చిన్నాల రాములు, కింజరాపు రాజారావు, ఎం.నాయుడు, డోల వాసు, అప్పలనాయుడు, రామారావు, మన్మథరావు పాల్గొన్నారు.

రిమ్స్‌లో చేపట్టిన డాక్టర్ల ఆందోళనకు మెడికవర్ ఎండీ, వైద్యాధికారి దానేటి శ్రీధర్ సంఘీభావం తెలిపారు. నిరంతరం రోగులకు సేవలందిస్తూ... ప్రజల బాధలను తొలగించే వైద్యులపై దాడులు పాశవికమైన చర్యగా అభివర్ణించారు.

పలాస : తప్పు చేశారని తెలిసిన వెంటనే మానవ మృగాలకు తక్షణమే కఠినంగా శిక్షించినట్లయితే ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. కలకత్తాలో ట్రైనీ డాక్టర్పై అత్యాచారం, హత్య ఘటనపై పలాసలోని ఐఎంఎ సేవ్ ఉమెన్, సేవ్ సొసైటీ పేరున నిరసన ర్యాలీకి పిలుపునిచ్చింది. దీనితో స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు రాలీ నిరసన చేపట్టారు. అనంతరం కాశీబుగ్గ పాతబస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వెద్యులు కూన మోహనబాబు, సాసుపల్లి హేమచందర్, పొందర జగదీష్, బాలకృష్ణ, జోత్స్న, రాజకుమార్, సందీప్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, సిపిఐ నాయకులు చాపర వేణుగోపాల్, బోనెల గోపాల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు మద్దిల వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

పొందూరు : పశ్చిమబెంగాల్‌లోని ఆర్‌జి గర్ ఆస్పత్రి మెడికోపై హత్యాచారం ఘటనను నిరసిస్తూ పొందూరు పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎం.సుజాత ఆధర్యాన నిరసన ర్యాలీని చేపట్టారు. మెడికోపై హత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించి ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఆస్పత్రి నుంచి పట్టణంలో ర్యాలీ చేపట్టి తహశీల్దార్ ఎస్.రమేష్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. వైద్యాధికారులు రాందాసు, ప్రతిభ, అనీల్‌కుమార్, అలీషా, స్టాఫ్‌నర్సులు చంద్రసుధ, శాంతమ్మ, కల్పన పాల్గొన్నారు.

తాడివలస, కింతలి పిహెచ్‌సిల ఆధ్వర్యాన...

మండల కేంద్రంలో తాడివలస, కింతలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆధ్వర్యాన పశ్చిమబెంగాల్‌లో మెడికో హత్యాచారాన్ని నిరసిస్తూ ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా నినాదాలు చేస్తూ బస్టాండ్ ఆవరణంలో మానవహారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో వైద్యాధికారులు జి.రమేష్‌నాయుడు, కె.నవీన్‌నా గవవన్, పి.శివశంకర్, పి.సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : కలకత్తాలోని వైద్య విద్యార్థినిపై హత్యాచారానికి నిరసనగా టెక్కలి జిల్లా ఆస్పత్రి వైద్య సిబ్బంది తెంబూరు రోడ్డులోని మానవహారం నిర్వహించారు.

బూర్జ : కలకత్తాలో మెడికోపై హత్యాచారం ఘటనకు నిరసనగా గుత్తావల్లి పిహెచ్‌సి వైద్యులు, ఆశా వర్కర్లకు నిరసన ర్యాలీ చేపట్టారు. వైద్యాధికారులు పావని, రోజా, రమ్యశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

మందస : అత్యాచారం కేసులో నిందితులను శిక్షించాలంటూ కోరుతూ హరిపురం సిహెచ్‌సి వైద్యులు జోగి నాయుడు, జ్ఞానేశ్వరి, షణ్ముఖరాజు, డయాలసిస్ మేనేజర్ స్వరూప్, క్లర్క్ సురేష్, హెడ్ సిస్టర్ విజయలక్ష్మిలు ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు.

కవిటి : అత్యాచారం కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని కవిటి ప్రభుతాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంజీ, బెలగాం ప్రభుత్వాస్పత్రి వైద్యులు రాకేష్ ఆచారి, కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం విధులు బహిష్కరించి సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు.

సోంపేట : సోంపేట, బారువ పిహెచ్‌సి వైద్య సిబ్బంది నిరసన ర్యాలీలు నిర్వహించారు. వైద్యులు రామకృష్ణ, రాజేంద్రప్రసాద్, లక్ష్మీనారాయణ, పి.రమేష్, వైద్య సిబ్బందితో కలిసి స్థానిక బస్టాండ్ కూడలి వద్ద మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. బారువ సామాజిక ఆస్పత్రి వైద్యులు బాలకృష్ణ, పి.దుర్యోధన, హేమంత్‌కుమార్, హిందు, చంద్రశేఖర్, కరుణశ్రీ, శ్రావణి అనూష నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యాక్రమాల్లో వైద్యులు ఎన్.దాసు, ప్రధాన శివాజీ, విజయ్ కుమార్, మంచు ప్రదీప్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు గోపి, కృష్ణారావు, సంస్కార భారతి కళాశాల విద్యార్థి పాల్గొన్నారు.

మెళియాపుట్టి : స్థానిక ప్రభుత్వాస్పత్రి వైద్య సిబ్బంది తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మెళియాపుట్టి, చాపర, కరజాడ పిహెచ్‌సి వైద్యులు గ్రీష్మ, అలేఖ్య, హేమంత లక్ష్మి, పావని, శివ కుమార్ పాల్గొన్నారు.

పాతపట్నం : పశ్చిమ బెంగాల్లో మెడికోపై జరిగిన అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సిహెచ్‌సి, ప్రయివేటు ఆస్పత్రుల సిబ్బంది నిరసన ర్యాలీ నిర్వహించారు.

సంతబొమ్మాళి: మండలంలోని నౌపడ, దండుగో పాలపురం, సంతబొమ్మాళి, బోరుభద్ర ప్రభుత్వాస్పత్రుల వైద్యులు, సిబ్బంది నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యాక్రమాల్లో వైద్యాధికారులు సుధీర్, సంధ్య, నందిని, సిబ్బంది రేజేటి సుబ్రహ్మణ్యం, వెంకటరావు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మండలంలోని అక్కుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నిరసన తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ... ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు విజయకుమార్, ఇఒ భాస్కరరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : వైద్య విద్యార్థినిపై జరిగిన హత్యాచార సంఘటనకు నిరసనగా స్థానిక స్వర్ణ భారతి విద్యా సంస్థల ఎలిమెంటర్, హైస్కూల్, జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్లకార్డులు చేతబట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. స్వర్ణభారతి విద్యా సంస్థల నుంచి దాసన్నపేట, ఆస్పత్రి రోడ్డు మీదుగా న్యాయాన్ని పరిరక్షించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో చైర్మన్ తులసీదాస్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్ : వైద్య విద్యార్థినిపై అత్యాచారం పాశవికమైన చర్య అని రాగోలు జెమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీలలిత అన్నారు. రాగోలులోని జెమ్స్ ఆస్పత్రిలో ఆవరణలో కలకత్తాలో వైద్య విద్యార్థిపై అత్యాచారం, హత్య ఘటనలను నిరసిస్తూ జూనియర్ డాక్టర్లు చేపట్టిన ధర్నాకు ఆస్పత్రి యాజమాన్యం సంఘీభావం తెలిపారు. ధర్నాలో అకడమిక్ డైరెక్టర్ సుధీర్, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న రిమ్స్ వైద్య సిబ్బంది

ఎచ్చెర్ల : మెడికోపై జరిగిన హత్యకు వ్యతిరేకంగా ట్రిపుల్ ఐటి అధ్యాపకులు క్యాంపస్ నుంచి అంబేద్కర్ యూనివర్సిటీ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ, రవీ గడేలా, డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్, ఎం.రామకృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహనరావు, అసోసియేటెడ్ డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ పాల్గొన్నారు.

నౌపడ : మహిళా జూనియర్ డాక్టర్‌పై అత్యాచార ఘటనను ఖండిస్తూ.. బావనపాడులో విద్యార్థులు శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బిజతులసీదాస్, కె.పరమేష్, కె.చంద్రయ్య, బిదుర్యోధన, బి.సురేష్ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న 'జెమ్స్' వైద్య సిబ్బంది

పొందూరు : నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది

సోంపేట : మానవహారం నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఇచ్ఛాపురం: ర్యాలీ నిర్వహిస్తున్న స్వర్ణభారతి విద్యార్థులు

నౌపడ : కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న చిన్నారులు

మహారాజ్య శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు శ్రీకాకుళంలో
EP 130/2023in OS 60/1995

Between:- **సాహే గరీబ్ ధరివేష్ టఖీయ** Rep by its Heredetry mttavalli బరాన్ బేగ్, S/o late హుస్సేన్ బేగ్ డైడ్, 2 ప్రస్తుత అడ్రస్ మహమ్మద్ బేగ్‌ఏబీబ్ సన్నాఫ్ లేట్ దాదాసాహెబ్, Herederty mttavalli R/o కాకి వీధి, పాత శ్రీకాకుళం and others ...DHR

And: **The state of AP rep by its District Collector Srikakulam and others** ...JDrs

Jdr No.6: బొద్దాన సాంబమూర్తి సన్నాఫ్ గారనాయుడు వయసు 58 సంవత్సరాలు రిక్షా డ్రైవర్ R/o గూనపాలెం రోడ్డు కాకి వీధి దగ్గర, పాత శ్రీకాకుళం శ్రీకాకుళం, మండలం శ్రీకాకుళం జిల్లా.

JDr No 7: పట్టణాల కళావతి W/o కృష్ణమూర్తి వయసు 56 సంవత్సరాలు టీ షాప్ యజమాని, గోనపాలెం రోడ్డు కాకి వీధి దగ్గర, పాత శ్రీకాకుళం ,శ్రీకాకుళం టౌన్.

Jdr No.8: మజ్జల నూకయ్య తండ్రి సీతయ్య వయసు 60సంవత్సరాలు రిక్షా డ్రైవర్ R/o గునపాలెం రోడ్, కాకి వీధి దగ్గర ,పాత శ్రీకాకుళం, శ్రీకాకుళం జిల్లా.

Jdr NO.10: పట్టిడాల @ పట్టణాల కళావతి వైఫ్ ఆఫ్ కృష్ణమూర్తి గృహిణి వయస్సు 60 సంవత్సరాలు, గూనపాలెం రోడ్, కాకి వీధి దగ్గర పాత శ్రీకాకుళం , శ్రీకాకుళం జిల్లా

Jdr No.11: ధర్మాన అప్పలనాయుడు సన్నాఫ్ వాసుదేవరావు వయసు 60 సంవత్సరములు R/o గూనపాలెం కాకి వీధి దగ్గర, పాత శ్రీకాకుళం, శ్రీకాకుళం టౌన్

Jdr No 12: అంబటి నారాయణమ్మ వైఫ్ ఆఫ్ శింకయ్య, వయసు 65 సంవత్సరాలు కూలి R/o గూనపాలెం కాకి వీధి దగ్గర పాత శ్రీకాకుళం శ్రీకాకుళం టౌన్.

Jdr No.15: పెద్దపాటి రాజేశ్వరి వైఫ్ ఆఫ్ లేట్ తమ్మారావు వైఎస్ 60 సంవత్సరాలు గృహిణి R/o మంగువారి తోట శ్రీకాకుళం పట్టణం.

Jdr No. 16: బరాటం అన్నపూర్ణ భర్త చంద్రశేఖర రావు వయసు 60 సంవత్సరాలు వ్యాపారం నీలమ్మ అమ్మోరు గుడి దగ్గర చిన్న బరాటం వీధి, శ్రీకాకుళం టౌన్.

Jdr No. 18: D. రాజేశ్వరరావు @ G rajeswararao, తండ్రి రాయప్ప వయసు 60 సంవత్సరాలు ఉద్యోగి R/o door NO.12-12-23 గునపాలెం, శ్రీకాకుళం టౌన్.

Jdr No.19: అంబటి భారతి భర్త అప్పలనాయుడు వయస్సు 60 సంవత్సరాలు ఉద్యోగి R/o గునపాలెంరోడ్డు కాకి వీధి దగ్గర పాత శ్రీకాకుళం, శ్రీకాకుళం టౌన్

పై నెంబర్ గల EP ప్రొసీడింగ్స్ లో మీ హాజరు నిమిత్తము పై కోర్టు వారు హాజరు కొరకు ఆర్డరు పాస్ చేసి ఉన్నారు సదరు EP **తేదీ 5-09-2024** మీ హాజరు నిమిత్తము పై కోర్టు వారు వాయిదా వేసి యున్నారు కావున ఆరోజు మీరు స్వయంగా గాని వకీల్ ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలో తెలియజేసుకొనవలెను లేనియెడల మీ పరోక్షము పై నెంబరు EP పై కోర్టు వారు తీర్మానం చెప్పబడును

// By Court Order //

పేరూరి నాగేశ్వరరావు
DHr తరఫున న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్:9848950706.

'మీకోసం' వినతులపై ప్రత్యేక శ్రద్ధ

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం

మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులను అత్యంత అంకితభావంతో పరిష్కరించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. కలెక్టరేట్‌లోని జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి జిల్లా అధికారులతో శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే వినతులను జిల్లా అధికారులు స్వయంగా పరిశీలించి సరైన పరిష్కారాన్ని అందించాలని ఆదేశించారు. ఫిర్యాదు పరిష్కారంలో నాణ్యత పెరగాలన్నారు. మీకోసం వినతుల పరిష్కారం ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మ కంగా చేపట్టిందని ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు. ఈ విధంగా కొన్ని శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి వాటిని ఇంకా మెరుగ్గా ఏ విధంగా పరిష్కరించవచ్చో తెలియజేశారు. అదేవిధంగా 2047 నాటికి వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా వివిధ శాఖలు ఏర్పరచుకున్న వంద రోజులు, సంవత్సర ప్రణాళికలు, ప్రగతి సూచికలను సమావేశంలో శాఖల వారీగా సమీక్షించా రు. ఈ సందర్భంగా జిల్లా నీటి యాజ మాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, పంచాయతీరాజ్ శాఖ ఎస్ఇ, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్, జలవనరులు శాఖ ఎస్ఇ, జిల్లా సప్లయి అధికారి, జిల్లా రెవిన్యూ అధికారి ఆయా శాఖల ప్రగతి నివేదికలను వంద రోజులు సంవత్సరానికి ఏ విధంగా నిర్ణయించారో అధికారులు వివరించారు. సమావేశంలో సిపిఒ లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ఉద్యోగుల బదిలీలు షురూ

- మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం
- కోరుకున్న చోటుకు బదిలీకి ప్రయత్నాలు
- ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకునే పనిలో ఉద్యోగులు

ఉద్యోగుల బదిలీలకు టిడిపి కూటమి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. బదిలీలకు సంబంధించి ఈ నెల 13న విధివిధానాన లను విడుదల చేసిన ప్రభుత్వం తాజాగా శనివారం జిఒ నంబరు 75 పేరుతో మార్గదర్శకాలను వెలువరించింది. జిల్లాలో మొత్తం 15 ప్రభుత్వశాఖల్లో బదిలీలను చేపట్టనుంది. వీటిలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మున్సిపల్ ఎడ్మిన్‌స్ట్రేషన్, గ్రామ, వార్డు సచివాలయా లు, పౌర సరఫరాలు, గనులు, భూగర్భ శాఖ, అన్ని ప్రభుత్వశాఖలోని ఇంజినీరింగ్ అధికారులు, దేవాదాయశాఖ, రవాణశాఖ, పరిశ్రమలు, వాణిజ్య తదితరల శాఖలకు చెందిన ఉద్యోగులు, అధికారులు బదిలీ చేయనుంది.

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ప్రభుత్వం ఈ నెల 19 నుంచి ఆగస్టు 31 వరకు నిషేధం ఎత్తేయడంతో బదిలీ ప్రక్రియ ప్రారంభం కానుంది. జిల్లాలో పలు ప్రభుత్వశాఖల్లో ఐదేళ్లుగా పనిచేస్తున్న అధికారులకు స్థానం చలనం కలగనుందనే చర్చ ఆయా శాఖల్లో వినిపిస్తోంది. కొన్ని ప్రభుత్వశాఖలకు అధికారుల నియామకం లేక ఇన్‌ఛార్జిలతోనే నెట్టుకొస్తున్నారు. జిల్లా రెవెన్యూ అధికారిగా గణపతిరావు జూలైలో ఉద్యోగ విరమణ పొందారు. ఆయన స్థానంలో ఇన్‌ఛార్జి ఎం.అప్పారావు కొనసాగుతున్నారు. జిల్లా పౌరసరఫరాలశాఖ, ఐసిడిఎస్ పీడీగా బి.శాంతిశ్రీ ఒక్కరే చూస్తున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి, సర్వశిక్షా ఎపిసిగా తిరుమల చైతన్య ఒక్కరే చూస్తు న్నారు. పరిశ్రమలశాఖకు ఇప్పటి వరకు ప్రభుత్వం జనరల్ మేనేజర్‌ను నియమించ లేదు. ఉప సంచాలకులు ఉమామహేశ్వరరావు ఇన్‌ఛార్జి బాధ్యతలు చూస్తున్నారు. సహకారశాఖ అధికారిగా ఉన్న బి.నగేష్ ప్రస్తుతం గృహ నిర్మాణశాఖ పీడీగాను బాధ్యతలు చూస్తున్నారు. ప్రభుత్వం ఈ నెల 19 నుంచి చేపట్టనున్న బదిలీలతో ఆయా శాఖలకు కొత్త అధికారులు రానున్నారు.

కోరుకున్న చోటుకు బదిలీకి యత్నాలు

పలు ప్రభుత్వశాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు, అధికారులు తమకు నచ్చిన చోటుకు వెళ్లేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. మంత్రులు, ఎమ్మెల్యేలతో సిఫార్సు లేఖలను తీసుకుంటున్నారు. కొంత మంది అధికారులు, ఉద్యోగులు వారి సామాజిక తరగతికి చెందిన ప్రజాప్రతినిధులతో పని నెరవేర్చుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో కొనసాగిన సందర్భంలో ఆ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు తమకు నచ్చిన వారిని ఆయా స్థానాల్లో నియమించారు. దీంతో పాటు డిఆర్‌డిఎ, డ్వామా, పౌరసరఫరాల సంస్థ, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్, గనులు, భూగర్భ వనరులు తదితరశాఖల్లో ఎన్నికల సందర్భంలో వచ్చిన అధికారులు, వైసిపి హాయంలో పని చేసిన వారూ ఉన్నారు. అటువంటి వారికీ స్థానచలనం తప్పదని ఉద్యోగ వర్గాలు భావిస్తున్నాయి.

వ్యవసాయ మంత్రి క్యాంప్ ఆఫీస్‌కు...

వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్తే తప్పని సరిగా తాము కోరుకున్న చోటుకు బదిలీ కావొచ్చన ప్రచారంతో అంతా మంత్రి క్యాంప్ కార్యాలయానికి వెళ్తున్నారు. ఇప్పటికే వంశధార ఎస్ఇ రాంబాబును, టెక్కలి ఇఇ బి.శేఖరరావును ఆయనే తీసుకొచ్చారని ప్రచారం జరగడంతో అధిక శాతం మంది ఉద్యోగులు, అధికారులు ఆయన్ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. వారిలో కొందరికి పనులు జరగుతుండగా మరికొందరు ఉసూరుమంటూ వెనుదిరుగుతున్నారు. మంత్రి అచ్చెన్నాయుడు తన సామాజిక తరగతికే ప్రాధాన్యమిస్తున్నారంటూ వాపోతున్నారు.

కూటమి అపరిచితం... బాబు సుపరిచితం



ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

టిడిపి, జనసేన, బిజెపి పార్టీల కలయికతో వచ్చిన కూటమి ప్రభుత్వం కొత్తదయినా బాబు పాలన అందరికీ సుపరితమే. నేనే మారానని ఒక్క పక్క చెప్తూనే మరొపక్క 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారంటూ అధికారులు, ఉద్యోగులను హెచ్చరిస్తుండటం చూస్తున్నాం. అనేక సమావేశాలు, సమీక్షల్లో జన్మభూమి-2 తీసుకొస్తానని చెప్పడంతో అధికారులు హడలెత్తిపోతున్నారు. నాటి జన్మభూమి సభలు, కమిటీల పెత్తనం, పనిఒత్తిడి గుర్తు చేసుకుని ఆందోళన చెందున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 45 రోజులు పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని ప్రభుత్వం ఇటీవల ప్రకటించడంతో రెవెన్యూ ఉద్యోగులకు టెన్షన్ పట్టుకుంది. అయితే అది కాస్తా వాయిదా పడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అన్ని ప్రభుత్వశాఖలకు వంద రోజులు, ఏడాది కాలం పాటు లక్ష్యాలను నిర్ధేశించుకుని పనిచేయాలని అధికారులకు ఇప్పటికే ఆదేశించడంతో అంతా ఉరుకులు పరుగులు తీస్తున్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లు, టెలీ కాన్ఫరెన్స్‌లు, సమావేశాలు, సమీక్షలతో ఉన్నతాధి కారులు కింది స్థాయి అధికారులు, ఉద్యోగులను ఊపిరి తీసుకోనియ్యడం లేదు. మరోవైపు మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు, ఉద్యోగులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోమంటూ వార్నింగులూ ఇస్తున్నారు.

ఖర్చు తక్కువ, ప్రచారం ఎక్కువ వచ్చేలా కార్యక్రమం రూపొందించడంలో దిట్టయిన బాబు అన్న కాంటీన్లకు ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా వంద చోట్ల ఘనంగా నిర్వహించి ప్రజల దృష్టిలో పడేటట్టు చేసుకోవడంలో కృతకృత్యులయ్యారు. క్యాంటీన్లు సిద్ధమవుతున్న నాటి నుంచి ప్రారంభోత్సవం వరకు భారీగా ప్రచారం వచ్చేలా చూసుకున్నారు. కేబినెట్ సమావేశాల్లో ఆర్థిక పరిస్థితి బాగోలేదని, జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు హితవు పలికిన బాబు క్యాంటీన్ల ప్రారంభం రోజున కోట్ల రూపాయాల్లో పత్రికలకు ప్రకటనలు ఇచ్చి దుబరా ఖర్చులో మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను గుర్తు చేశారు.

జిల్లాలో పాడయిన రోడ్లకు మరమ్మతులు చేపడుతుందని ప్రజలు భావిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందరికీ షాక్ ఇచ్చేలా తన మనసులోని మాటను బయట పెట్టారు. జిల్లాలోని ముఖ్యమైన రహదారులను పిపిపి పద్ధతిలో జాతీయ రహదారుల స్థాయిలో అభివృద్ధి చేస్తామంటూ చెప్పుకొచ్చారు. రాష్ట్ర రహదారులనూ ప్రయివేట్‌కు అప్పగించాలన్నది బాబు ఆలోచనగా కనిపిస్తోంది. రహదారుల నిర్వహణను ప్రయివేట్ సంస్థలకు, వ్యక్తులకు అప్పగిస్తే వారేమీ ఊరకనే పెట్టుబడులు పెట్టరని అందరికీ తెలిసిందే. రహదారుల మార్గంలో నిర్దిష్ట ప్రదేశాల్లో టోల్ గేట్లు ఏర్పాటు చేసి డబ్బులు వసూలు చేసే కార్యక్రమం మొదలుపెడతారు. దీనిపై ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో అంటే కార్లు, లారీలు, బస్సులకే కదా డబ్బులు వసూలు చేస్తామంటూ చెప్పుకొచ్చారు. ఇప్పటికే జాతీయ రహదారులపై వసూలు చేస్తున్న టోల్ ట్యాక్స్‌లు వాహనదారులకు భారంగా మారిన నేపథ్యంలో రాష్ట్ర రహదారులకూ ట్యాక్స్‌లు కట్టించుకుంటే ప్రజల్లో వ్యతిరేకత రావడం ఖాయం.

సరుకు రవాణ వాహనాలపై టోల్ టాక్స్ విధిస్తే దాని అంతిమ భారం వినియోగదారుడిపై పడుతుందని అర్థశాస్త్రం అభ్యసించిన బాబుకు మాత్రం తెలియదా? ప్రజలకు ఏదీ ఉచితంగా ఇవ్వకూడదన్న ప్రపంచ బ్యాంకు విధానాలకు అలవాటు పడిన బాబు పాలన మనకు కొత్తేమీ కాదు. చివరకు ప్రభుత్వ వైద్య రంగాన్నీ ప్రయివేట్‌కు అప్పగించే ప్రతిపాదనలకు తెర తీశారు. పిపిపి (ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యం) పేరుతో ప్రభుత్వాస్పత్రులను ప్రయివేట్‌కు అప్పగించడంతో పాటు కొత్తగా ఆస్పత్రులు నిర్మించే వ్యక్తులకు భూములు, ఇతర మౌలిక వసతులు కల్పిస్తామని చెప్తున్నారు. ఇదే విధానం అమలయితే ప్రభుత్వ వైద్య రంగం కనుమరుగు కానుంది. పేదలకు ఉచిత వైద్యం అందే పరిస్థితి కూడా ఉండదు.

పారిశ్రామిక రంగంపై బాబుపై తీసుకుంటున్న కొత్త కొత్త నిర్ణయాలు ప్రజలకు ఎంత మేరకు మేలు చేస్తాయే వేచి చూడాల్సింది. గతంలో ల్యాండ్ బ్యాంకు పేరుతో ప్రతి జిల్లాలో భూ బ్యాంకులను ఏర్పాటు చేసి, పారిశ్రామిక వేత్తలకు, తన మనుషులకు ధారదత్తం చేసిన చంద్రబాబు ఇప్పుడు పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి 4పి విధానం తీసుకువస్తామని చెప్తున్నారు. జిల్లాలో ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల సంస్థ (ఎపిఐఐసి) ఆరు చోట్ల 530 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక పార్కులను ప్రయివేట్ సంస్థలు లేదా వ్యక్తులకు 4పి విధానంలో అప్పగించనుందనే చర్చ నడుస్తోంది. అంటే మరోసారి తన పార్టీ అనుయాయులకు కారు చౌకగా భూములు అందించే పనికి తెర తీసినట్లు అర్థమవుతోంది.

జిల్లాలో మూలపేట పోర్టు, దానికి సమీపంలోనే ఎయిర్‌పోర్టు ప్రయత్నాలు నెరపుతున్న ప్రభుత్వం సంక్షేమ పథకాల దగ్గరకొచ్చేసరికి బీద అరుపులు అరుస్తోంది. రాష్ట్ర ఖజానా చూస్తే ఖాళీ అయిపోయిందని, హామీలు ఎలా అమలు చేయాలో భయమేస్తుందంటూ అసెంబ్లీలో వక్కానించడం చూశాం. డిఎస్‌సి నోటిఫికేషన్‌పై తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగుల సహనాన్ని పరీక్షిస్తున్నారు. డిసెంబరులో పరీక్షలు నిర్వహిస్తామంటూ హామీని వాయిదా వేశారు. ఉపాధ్యాయులు లేనిచోట విద్యా వాంటీర్లను నియమించుకోవాలని అధికారులు సూచించడం నిరుద్యోగ ఉపాధ్యాయులకు మింగుడు పడటం లేదు. డిఎస్‌సి, ఉద్యోగ నోటిఫికేషన్ల భర్తీపై కసరత్తు చేపట్టాల్సిన కూటమి ప్రభుత్వం కార్యకర్తలు, నాయకులకు నామినేటెట్ పదవుల పంపకంపై కసరత్తు చేస్తున్నట్లు వస్తున్న వార్తలు నిరుద్యోగులకు ఆగ్రహాన్ని తెప్పిస్తున్నాయి.

2014-19 కాలంలో నిరుద్యోగులకు భృతి, ఆడపిల్లలకు మహాలక్ష్మి పథకం, రైతులకు రుణమాఫీ వంటి హామీలను టిడిపి ఎగ్గొట్టిన తర్వాత 2019లో టిడిపికి ఎటువంటి ఫలితాలను వచ్చాయో మనం చూశాం. ఆ పరిస్థితి రాకుండా ఉండాలంటే పారిశ్రామిక వేత్తలకు, సంపన్నులకు మేలు విధానాలు వీడి ప్రజలకు ఇచ్చిన హామిలపై దృష్టి పెడితే బాగుంటుంది.

IN THE HON'BLE COURT OF THE JUNIORI CIVIL JUDGE AT ICHAPURAM
I.A 10/2024 IN O.S.01/2024

Between:-
Uppada Kurmarao ...Petitioner/Plaintiff
And:-Korikana Veeraswami ...Respondent/Defendant

NOTICE UNDER OR.38 Rule 5 C.P.C

To,
KORIKANA VEERASWAMI, S/o LOKANADHAM aged about 50 years ,business, R/o. Sharadha puram - vill. & P.O. Sompeta Mandalam

Where as above named petitioner as filed an application for attachment before judgement of the schedule mentioned property . If you have any objection to the same at appear before the Hon'ble Court on **19-9-2024 at 10:30 A.M** in person or through Advocate or else the matter will be set Exparty.

SCHEDULE OF PROPERTY

Vacant site situated in the compound or Transport Office at Purushottapuram Village Ichapuram Municipality Srikakulam District , Ichapuram Sub-Registration towards Western row of Old N.H.5 road bearing S.No. 118/36 and its extent is 592.65 square yards length and width which is bounded by
East :- Old N.H.5 Road,
South :- Korikana Veeraswami's site ,
West :- Vacant site of Reyyi Krishna Rao ,
North :- Vacant site of K.Veeraswami.

S.L. NARAYANA
ADVOCATE, ICHAPURAM

IN THE HON'BLE COURT OF THE JUNIORI CIVIL JUDGE AT ICHAPURAM
O.S.01/2024

Between:-
Uppada Kurmarao ...Plaintiff
And:-
Korikana Veeraswami ...Defendant

NOTICE

To,
KORIKANA VEERASWAMI, S/o Lokanadham aged about 50 years ,business, R/o. Sharadha puram - vill. & P.O. Sompeta Mandalam, Srikakulam - District

Please take Notice that the plaintiff has filed the above suit against you for recovery of Pronote Amount due with interest , and the matter is posted to **19-09-2024 at 10:30 A.M.** for your appearance before the Hon'ble Court in person or through Advocate or else the matter will be decided in your absence.

S.L. NARAYANA
ADVOCATE, ICHAPURAM

మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

బోరుభద్ర రోడ్డు విస్తరణకు చర్యలు

వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మండలంలోని బోరుభద్ర రోడ్డు విస్తరణ పనులు చేపడతామని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోని బోరుభద్ర, మలగాం, ఆర్.హెచ్.పురం పంచాయతీల్లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బోరుభద్ర నుంచి మేఘవరం రహదారి వల్ల ప్రజలు, వాహన చోదకులు తీవ్ర అవస్థలు పడుతున్నారని కార్యకర్తలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి త్వరలో పనులు చేపడతామని హామీనిచ్చారు. బోరుభద్ర పంచాయతీలో కాలువలు ఆధునికీకరణ చేపట్టాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్‌నర్స్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఎంపిటిసి మాజీ సభ్యులు వల్లభ వసంతరావు, బోరుభద్ర ఉప సర్పంచ్ కె.భాస్కరరావు, వజ్జ ప్రభాకర్ అన్నారు. మంత్రి స్పందిస్తూ... రెండు రోజుల్లో స్టాఫ్‌నర్సును నియమిస్తానని అన్నారు. మలగాం పంచాయతీలో ఐదేళ్లుగా కాలువల అభివృద్ధి పనులు చేపట్టలేదని మాజీ సర్పంచ్ బుచ్చ మురళి తెలిపారు. అనంతరం ఆర్.హెచ్.పురంలో టిడిపి టిడిపి నాయకులు ఎన్ని గౌరినాయుడు తల్లి మృతి చెందడంతో ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు జీరు భీమారావు, ముద్దపు రమణ, మెండ త్రినాథ్, మోడి రామచంద్రరావు, పెరుమాళ్ల పాల్గొన్నారు.

శ్రీధర్‌కు పురస్కారాన్ని అందజేస్తున్న సిఎం చంద్రబాబు

శ్రీధర్‌కు రాష్ట్రస్థాయి పురస్కారం

ప్రజాశక్తి- రణస్థలం

స్థానిక ఆదర్శ పాఠశాల 2023-24 ఏడాదికిగాను రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన విషయం పాఠకులకు విధితమే. అయితే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడ ఇందిరాగాంధీ ఆడిటోరియంలో సిఎం నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా పాఠశాల ప్రిన్సిపాల్ పొట్నూరు శ్రీధర్ రాష్ట్ర ఉత్తమ పాఠశాల పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పురస్కారం రావడంపై మరింత భాధ్యత పెరిగిందని పురస్కారం రావడంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సమిష్టి కృషి ఫలితమేనన్నారు. ఈ పురస్కారం రావడంతో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ బొత్సకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కిరణ్‌కుమార్

ఎమ్మెల్సీ బొత్సకు అభినందనలు

లావేరు, రణస్థలం: విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం వైసిపి నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఇచ్ఛాపురం : విశాఖ జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులుగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పాతపట్నం : విశాఖ జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులుగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు శనివారం బొత్సను కలిసి శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

లోక్ అదాలత్ మంచి అవకాశం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

ప్రజాశక్తి- శ్రీకాకుళం లీగల్

సెప్టెంబరు 14న నిర్వహించనున్న లోక్‌అదాలత్ కక్షిదారులకు మంచి అవకాశమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు స్థానిక జిల్లా కోర్టు భవనంలో జిల్లాలోని న్యాయమూర్తులతో వర్చువల్ గా సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ప్రీ లీటిగేషన్ కేసులను ఎక్కువ చేయాలని కోరారు. కక్షిదారుల మధ్య మధ్యవర్తిత్వం చేయించాలన్నారు. వారి వాదనలు తెలుసుకోవాలన్నారు. వారి మధ్య ఉన్న సమస్యను తొలిగించడానికి మధ్యావరిత్వం ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి న్యాయ సేవాధికార సంస్థ ఆర్.సన్యాసి నాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగేశ్వరరావు

'ఐతమ్' విద్యార్థులకు శిక్షణ

టెక్కలి రూరల్: టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల సిఎస్‌ఇ తృతీయ ఏడాది బిటెక్ విద్యార్థులకు ఎపిఎస్ఎస్‌డిసి సిఎంస్ ఎక్సెలెంట్ సెంటర్ ద్వారా 'ఎడబ్ల్యూఎస్-క్లౌడ్ కంప్యూటింగ్'పై నాలుగు వారాల పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. ఎడ్ల్యూఎస్-క్లౌడ్ ఈజ్ ఎమర్జింగ్ టెక్నాలజీ, వైడ్ రేంజ్ ఆఫ్ కంపెనీస్ యుటిలైజేషన్ బేస్ సర్వీసెస్, క్లౌడ్ టెక్నాలజీ హేజ్ నంబర్ ఆఫ్ బెనిఫిట్స్ ఫర్ డెవలపింగ్ ది వెబ్ అప్లికేషన్స్ వంటి అంశాలపై ఎపిఎస్ఎస్‌డిసి ట్రైనర్ అనిల్‌కుమార్ తర్ఫీదు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్‌డి డాక్టర్ వై.రమేష్, ఎపిఎస్ఎస్ సి స్పోక్ డాక్టర్ బి.రామారావు, సిఎస్‌ఇ విభాగ కో-ఆర్డినేటర్లు జి.సూర్య పవన్, అనూషలు ఈ శిక్షణా తరగతులను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

నిర్లక్ష్యపు వరద

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని హద్దుబంగి గెడ్డ సాగునీటి కాలువ పూడిక పేరుకు పోవడంతో వర్షం పడితే చాలు నీరు కుమ్మరి కాలనీ, రెల్లి వీధిల్లోని ఇళ్లలోకిచొచ్చుకుపోతుంది. దీంతో కాలనీ వాసులు కంటి నిండా కునుకు లేకుండా బిక్కుబిక్కు మంటూ కాలం గడుపు తున్నారు. కుమ్మరివీధి కాలనీ కి చెందిన కెంబురు విజయ అనే మహిళ ఇంట్లోకి వరద నీరుచొచ్చుకుపోయింది. దీంతో రెండు రోజుల నుంచి భయం భయంగా నిద్రలేని రాత్రులు గుడిపింది. ఇంట్లో ఒంటరిగా జీవనం సాగిస్తున్నరు. ఆమె కుమారులు, కోడళ్లు ఉపాధి కోసం విజయవాడ వలస పోయారు. ఇంట్లోకి వెళ్లిన నీటిని చిన్నపాటి మోటారు ద్వారా బయటకు పార వేస్తున్నారు. ఇంట్లో మూడు అడుగులు నీరు ఉండడంతో వంట చేసుకోవడానికి వీలు లేకుండా పోవడంతో ఆకలితో పస్తులు ఉండాల్సి వస్తోందని వాపోయింది. వేసవిలో గెడ్డలో పేరుకుపోయిన పూడికను తొలగించక పోవడంతో ఈ దుస్థితి వచ్చింది. మూడు అడుగులు ఎత్తున రోడ్డుపై నీరు ప్రవహించ డంతో పాదచారులు, వాహన దారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రోడ్లపై ప్రవహిస్తున్న కాలువ వరద నీరు


మోటారు ద్వారా వరద నీటిని బయటకు పంపుతున్న మహిళ

అధికారులు స్పందించాలి

మండల కేంద్రంలోని కుమ్మరివీధిలో హడ్డుబంగి గెడ్డ సాగునీటి కాలువ వరద నీరు చేరి ఇబ్బందులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పాలకులు, అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రెండు రోజులుగా హడ్డుబంగి గెడ్డ వరద వచ్చి ఇళ్లోకి, వీధుల్లోకి చేరుతుందని తెలిపారు. ఈ వరద నీటి వల్ల విష జ్వరాలు పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఈయనతో పాటు దళిత నాయకులు దూళి అప్పన్న. ప్రసాద్, మిన్నారావు ఉన్నారు.

వరద నీటిని పరిశీలిస్తున్న సిర్ల ప్రసాద్

కెజిబివిలకు నిధుల మంజూరు

ప్రజాశక్తి- ఆమదాలవలస

నియోజకవర్గంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని ఆమదాల వలస, బూర్జ, పొందూరు మండలాల్లో ఉన్న కెజిబివి పాఠశాలల్లో పలు అభివృద్ధి పనులకు రూ.కోటి 23 లక్షల 54 వేల 152 మంజూరైనట్లు ఆ ప్రకటనలో తెలిపారు. ఈ నిధులు సర్వశిక్ష అభియాన్ ద్వారా మంజూరైనట్లు తెలిపారు. కెజిబివిలకు నిధుల మంజూరు చేసిన సిఎం చంద్ర బాబు, విద్యాశాఖమంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నియామక పత్రాన్ని అందజేస్తున్న విసి రజని

ఆడిట్ సెల్ ఏర్పాటు

ఎచ్చెర్ల: డా. బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ఆడిట్ సెల్‌ను నూతనంగా ఏర్పాటు చేశారు. 'వర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం (డిసిఎంఎస్)కు చెందిన డా.ఎస్. తారకేశ్వరరావును ఈ సెల్‌కు డైరెక్టర్‌గా నియమించారు. ఈ మేరకు వైస్ ఛాన్సలర్ కె.ఆర్.రజని నియామక ఉత్వర్వులను శనివారం ఆయనకు అందజేశారు. యూనివర్సిటీలో అకౌంటింగ్, బ్యాంకింగ్ వ్యవహరాల్లో అంతర్గత ఆడిట్ సక్రమంగా జరిగేలా చూడాలని సూచించారు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత పాల్గొన్నారు. అయితే డిసిఎంఎస్‌కు చెందిన అధ్యాపకులు డా. బి.ప్రకాశ్ బాబు, డా.ఎం.రాంజీ నాయిక్, డా. సంతోష పావనితో పాటు వి.జనార్ధనరావు, ఎస్.వి. రమణ ఆడిట్ సెల్‌కు సభ్యులుగా నియమితులయ్యారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న జడ్జి జ్యోత్స్న

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి- పొందూరు

బాలికల సంరక్షణకు సంబంధించిన చట్టాలపై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్‌జడ్జి బి.జ్యోత్స్న అన్నారు. మండల కేంద్రంలో బాలికల బిసి వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకుని వాటిని సాధించేందుకు శ్రమించాలని, సెల్‌ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. బాలికలకు చట్టాలపై తెలియజేశారు. అనంతరం వసతిగృహం గదులను, పరిసరాలను పరిశీలించారు. ఈమెతో పాటు వసతిగృహం సంక్షేమాధికారిణి పైడి పద్మావతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి పావని

వైద్య శిబిరానికి స్పందన

బూర్జ: మండలంలో అల్లెనలో బూర్జ పిహెచ్‌సి వైద్యాధికారి పావని ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 76 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 15 మంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ కాచి వడబోసిన నీటిని తాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ అప్పలస్వామి, హెల్త్ సూపర్‌వైజర్ ఎల్.సరోజిని, ఎంఎల్‌హెచ్‌పి కె.ప్రవల్లిక, ఎఎన్ఎం ఎస్.మాలతీ, బి.సతీష్, ఆశ కార్యకర్తలు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చేసిన సేవలే గుర్తింపు

ప్రజాశక్తి- కవిటి

ఉద్యోగికి చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఎపిడి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని ఎపిఒగా విధులు నిర్వర్తించి ఇటీవల ఉద్యోగం విరమణ చేసిన కడియం భాస్కరరావు దంపతులను స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎపిడి మాట్లాడుతూ తన వృత్తి జీవితంలో ఎటువంటి రిమార్క్ లేకుండా పనిచేసిన ఘనత భాస్కరరావుదని కొనియాడారు. ఆయన విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి, ఎఒ శ్రీనివాసరెడ్డి, ఇఒపిఆర్‌డి శివాజీ పాణిగ్రాహి, ఎపిఎం గోవిందరావు, ఎపిఒ మోహనరావు, సోంపేట, కంచిలి, మందస ఎపిఒలు, కవిటి ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

భాస్కరరావు దంపతులను సన్మానిస్తున్న సిబ్బంది

అసంపూర్తి పనులు పూర్తి చేయాలి

ఎమ్మెల్యే గొండు శంకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి, రూరల్ మండలాన్ని రాష్ట్రంలోనే నెం 1గా తీర్చిదిద్దుకునేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపునిచ్చారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి అంబటి నిర్మల అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే ప్రారంభించిన పనులను అసంపూర్తిగా నిలిపి వేయవద్దని, వాటిని పూర్తి చేయాలని, బిల్లులు చెల్లించే బాధ్యత తనదన్నారు. నైర, కల్లేపల్లి గ్రామాల్లో ఎస్‌సి సామాజిక భవన నిర్మాణాలను కూడా పూర్తి చేయాలన్నారు. ఫేజ్ 1, 2లో తవ్విన రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని, అలాగే మధ్యలో నిలిపివేసిన పనులకు సంబంధించి జిల్లాపరిషత్ నుంచి నిధులు రావాల్సి ఉంటే ఆ నిధులను తెప్పించాలని జెడ్‌పిటిసి రుప్ప దివ్యకు సూచించారు. గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని గ్రామాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన కూడా చేయకుండా ప్రజలను గాలికొదిలేసిందన్నారు. రాగోలు పంచాయతీని కార్పొరేషన్ పరిధిలోకి తీసుకొచ్చి అభివృద్ధి చేయాలన్న ఆలోచన తనకు ఉందని ఆ గ్రామంలో సర్వే నిర్వహించి ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ పనితీరు బాగులేదని, ఎఇ శ్రీనివాసరావును సభ్యులు ప్రశ్నించారు. దీనిపై ఆయన గతంలో నిధులు లేవని, అందుకే పనులు చేయలేకపోయామని సమాధానం ఇచ్చారు. ఎరువులు కొరత ఉందని సభ్యులు చెప్పడంతో వ్యవసాయ శాఖ జెడితో అక్కడే మాట్లాడి మండలానికి పూర్తిస్థాయిలో ఎరువులను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఇఒపిఆర్‌డి, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ప్రకాశరావు, సత్యన్నారాయణ, తహశీల్దార్ గణపతిరావు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

విలువలతో కూడిన విద్యను నేర్పించాలి

ఎమ్మెల్యే కూన రవికుమార్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

విలువలతో కూడిన విద్యను సమాజంపై అవగాహన కల్పించే విధంగా విద్యార్థులకు బోధించాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండలంలోని తొగ్గవలస కెజిబివి పాఠశాలలో వన్ స్టాప్ సెంటర్ ఆడపిల్లలను చదివిద్దాం రక్షిద్దాం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలు, నిరాశ్రయులైన పిల్లల కోసం కెజిబివిలు ఏర్పాటయ్యాయన్నారు. 1990లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఏయే మండలాల్లో మహిళలు విద్యలో వెనుకబడి ఉన్నారో ఆ మండలాల్లో కెజిబివిలు ఏర్పాటు చేశారన్నారు. మహిళలపై అఘాయిత్యాలు నిత్యకృత్యంగా మారాయన్నారు. తన అక్కపై అత్యాచారం చేసినందుకు ప్రశ్నించిన తమ్ముడిని పెట్రోల్ పోసి తగలబెట్టిన ఉదంతం కూడా మన రాష్ట్రంలోనే చూసామన్నారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గడచిన వైసిపి పాలనలో గంజాయి రాష్ట్రంగా మారి మహిళలపై అఘాయిత్యాలు అరాచకాలకు నిలయంగా రాష్ట్రం మారిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, నూక రాజు, సంపదరావు, మురళీ, బొడ్డేపల్లి గౌరీపతి లక్ష్మీనారాయణ, గుడ్ల దుర్గాప్రసాద్, తమ్మినేని అప్పలనాయుడు, కూన ఆంజనేయులు పాల్గొన్నారు.

పనికి రాకున్నా పేర్లు నమోదు

గ్రామసభలో బయటపడిన 'ఉపాధి' అవినీతి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మండలంలోని కొత్తపల్లిలో చేపట్టిన ఉపాధి హామీలో పెద్దఎత్తున అవినీతి చోటుచేసుకుంది. గ్రామంలో లేని వారికి, ఊర్లో ఉంటూ పనికిరాని వారి పేర్ల మీద ఫీల్డ్ అసిస్టెంట్ హాజరు వేసి డబ్బులు చెల్లింపులు కూడా జరిగిపోయాయని ఎస్ఆర్‌పి పున్నపునాయుడు అధ్యక్షతన శనివారం నిర్వహించిన గ్రామసభలో వెల్లడైంది. గ్రామానికి చెందిన విశ్రాంతి ఆర్మీ ఉద్యోగి పనిలోకి రాకుండా ఆయన పేరున చెల్లింపులు జరిగాయి. అయితే గ్రామసభలో ఆయన భార్య వచ్చి జాబ్ కార్డులో నా పేరు లేని కారణంగా మా ఆయన పేరున పనిచేయటం జరిగిందని అధికారులు ముందు తెలియజేసింది. గ్రామానికి చెందిన 32 కూలీలు ఒక్కొక్కరి నుంచి మేట్లు వారానికి రూ.100లు వసూళ్లు చేసినట్లు ఇటీవల నిర్వహించిన సామాజిక తనిఖీల్లో వీరంతా డిఆర్‌పి దృష్టికి తీసుకొచ్చారు. అలాగే గ్రామంలో ఎప్పుడో వేసిన పునాదులపై ఉపాధి హామీ ద్వారా చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించినట్లు గ్రామస్తులు గ్రామసభలో వివరించారు. గ్రామానికి చెందిన వేదనదారుడు శంకర్ పనిలోకి పూర్తిగా రానప్పటికీ అతని పేరున మస్టర్ వేసి డబ్బులు పడిన తరువాత అతని వద్ద రూ.6వేలు తీసుకున్నారని తెలిపారు. తెలిపారు. అలాగే కొండాల అశోక్ మద్యం షాపులో పనిచేస్తున్నా... ఆయన పేరున కూడా మస్టర్లు వేసి అవనీతికి పాల్పడినట్లు తనిఖీల్లో బయటపడింది. సుమారు వంది కూలీలు పనికి వెళ్లినా వారికి వంద రోజులు పని కల్పించినట్లు రికార్డుల్లో ఉందని అధికారుల దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఏ చెరువులో మొక్కలు నాటలేదని, గతంలో నాటిన మొక్కలు మాత్రమే చూపిస్తున్నాడని అన్నారు. మొక్కలు నాటినట్లు నమోదు చేసి డబ్బులు తీసుకున్నాడని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామంలో 411 మంది పింఛనుదారులు ఉన్నారని, చాలా వరకు అనర్హులకు పింఛను అందుతున్నట్లు గ్రామసభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ గ్రామసభలో సర్పంచ్ ప్రతినిధి జి.రాము, మాజీ సర్పంచ్ ప్రతినిధి శిమ్మ సింహాచలం, కోరాడ సుబ్రమణ్యం, దుబ్బ శివాజీ నాయుడు, ఎంపిటిసి ప్రతినిధి పంకు రాము, కార్యదర్శి కె.కృష్ణారావు, ఎస్ఆర్‌పి పున్నమినాయుడు, డిఆర్‌సి 3 సత్యన్నారాయణ, ఎపిఒ ఆరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న ఎస్ఆర్‌పి పున్నపునాయుడు

హిజ్రాల సమస్యలు పరిష్కరిస్తా

హిజ్రాలతో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

హిజ్రాలు సమస్యలు పరిష్కరిస్తానని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు మండలంలోని నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా హిజ్రాలు పలు సమస్యలను వివరించారు. సమాజంలో తమను చిన్నచూపు చూస్తున్నారని, కూటికోసం కోటి విద్యలు అన్న చందాన తమ జీవనం ఏదోలా నెట్టికొస్తున్నామని అన్నారు. అయితే అందరి నోట తమ హేళన పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మా కంటు ఒక గుర్తింపు నిచ్చేలా ప్రభుత్వం సహకరించాలని కోరారు. తమ జీవన ఉపాధికి కూడా ఏదో పథకం రూపొందించి ఉపాధి కల్పించాలని వారు కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి మీ విషయం ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్లి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బ్రహ్మ కుమారిలు అచ్చెన్నాయుడుకు సోదరి భావంతో రాఖీ కట్టి అశ్వీరదించారు.

స్కూల్ కమిటీ ఎన్నిక ప్రశాంతం

రణస్థలం: మండలంలోని పాతర్లపల్లి జెడ్‌పి హైస్కూల్‌లో శనివారం జరిగిన స్కూల్ కమిటీ ఎన్నికల్లో చైర్మన్‌గా చుక్క శ్రీరాములు, వైస్ చైర్మన్‌గా మాగుపల్లి యర్రయ్యతో పాటు 24 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ ఎన్నికల్లో గెలుపొందిన చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులకు ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాతర్లపల్లి సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ, ఉప సర్పంచ్ జగ్గురోతు అప్పలనాయుడు, ఎన్‌జిఆర్ పురం సర్పంచ్ ప్రతినిధి, మైలపల్లి పిల్లతాత, ఎంపిటిసి ఉప్పాడ అప్పన్న, వైసిపి నాయకులు ఉన్నారు.

రణస్థలం : ఎన్నికైన జిల్లా పరిషత్ హైస్కూల్ స్కూల్ కమిటీ సభ్యులు

కోరం లేక చైర్మన్ ఎన్నిక మళ్లీ వాయిదా

కోటబొమ్మాళి: మండలంలోని దండ ప్రాథమికోన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కోరం లేక మళ్లీ వాయిదా పడింది. శనివారం 8, 5 తరగతుల్లో విద్యా కమిటీలను ఎన్నుకున్నారు. మూడు తరగతుల్లో కోరం పూర్తికాక ఎన్నుకోలేదు. ఇరు గ్రూపులు పాఠశాలకు చేరుకున్నా... కోరం మూడు తరగతులు మాత్రమే పూర్తికాని నేపథ్యంలో మరో మారు వాయిదాకు దారి తీసింది. గతంలో జరిగిన ఘర్షణల నేపథ్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛీనీయ సంఘటనలు జరకుండా పోలీస పలు చర్యలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులుగా ఎం.మన్మథరావు, జి.ఆనందరావులు హజరైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొండు నారాయణరావు తెలిపారు. అలాగే ఎన్నికల తేదీని త్వరలోనే ప్రకటిస్తామన్నారు. టెక్కలి సిఐ కె.శ్రీనివాసరావు, ఎస్ఐ షేక్‌మహ్మద్‌అలీ బందోబస్తు నిర్వహించారు.

నగదు అందజేస్తున్న సిఐటియు నాయకులు

విరాళం అందజేత

ప్రజాశక్తి- శ్రీకాకుళం

కేరళ రాష్ట్రం వయనాడ్ ప్రకృతి బీభత్సానికి గురైన వరద బాధితుల కోసం సిఐటియు జిల్లా కమిటీ తరుపున రూ.20 వేలు విరాళాలను సేకరించారు. ఈ విరాళాన్ని నెల్లూరులో జరుగుతున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో సిఐటియు అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత, సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వి.నాగేశ్వరరావు, సిహెచ్.నర్సింగరావు, ఉపాధ్యక్షులు బేబిరాణికు సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, ఉపాధ్యక్షులు కె.నాగమణిలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదలు కారణంగా వయనాడ్ సర్వం కోల్పోయిన వారికి సహాయంగా సిఐటియు కేంద్ర కమిటీ పిలుపుమేరకు విరాళాలు వసూలు చేసి అఖిల భారత కమిటీ ద్వారా పంపించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి వరద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వయనాడ్ వరద బాధితులకు ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. విరాళాన్ని అందజేసిన వారిలో సిఐటియు జిల్లా కార్యదర్శులు అల్లు మహాలక్ష్మి, ఎన్.వి.రమణ, హెచ్.ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

నందిగాం : మండలంలోని పెద్దినాయుడుపేట వద్ద జాతీయ రహదారి 16పై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. టెక్కలి వైపు నుంచి పలాస వైపు వెళ్తున్న లారీ సడన్‌గా బ్రేక్ వేయడంతో అదే మార్గంలో వెనుకనుండి వస్తున్న మరో లారీ బలంగా వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ వినోద్ కుమార్ పాటిల్, క్లీనర్ అంజన్ కుమార్ సింగ్‌లు గాయపడ్డారు. క్షతగాత్రులను హైవే అంబులెన్స్ సహాయంతో పలాసలోని ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం డ్రైవర్ వినోద్ కుమార్ పాటిల్‌ను మెరుగైన వైద్యం కోసం జిల్లా సర్వజనాస్పత్రికి రిఫర్ చేశారు. ఎస్ఐ మహమ్మద్ అమీర్ అలీ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ లక్ష్మణరావు

ముమ్మరంగా వాహనాల తనిఖీ

ఇచ్ఛాపురం : ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతం లొద్దపుట్టు కూడలి వద్ద రూరల్ ఎస్ఐ లక్ష్మణరావు శనివారం వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. ఒడిశా నుంచి వస్తున్న బైక్‌లు, వ్యాన్‌లు, లారీలను తనిఖీ చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే జరినామా తప్పని హెచ్చరించారు. ఈ సందర్భంగా నిబంధనలు అతిక్రమించిన వాహనదారులకు రూ.12,235 జరిమానా రూపేణా వసూలు చేశారు.

హెచ్ఐవిపై అవగాహన

రణస్థలం రూరల్ : హెచ్ఐవి సుఖ వ్యాధులపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని ఎస్ఎన్‌పి, సిఎస్‌సి ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మణ్, సమన్వయకర్త భైరి రాంప్రసాద్ అన్నారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు జిల్లాలో మండల కేంద్రంలోని కౌముది జూనియర్ కళాశాలలో హెచ్ఐవి, సుఖ వ్యాధులపై శనివారం అవగావాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆవేశాలకు లోను కావద్దని, కండోమ్ ఉపయోగాలు, 2017 హెచ్ఐవి యాక్టు గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ గంట శ్రీధర్, ఉదయ్‌భాస్కర్, శర్మ, ఆర్.లక్ష్మి, బలిజపల్లి రోజారమణి, కౌముది కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ కొనపాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

ఒడియా మాధ్యమంలో ఎన్ఎంఎంఎస్

కవిటి: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్ఎంఎంఎస్ పరీక్ష తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాల్లో నిర్వహిస్తున్నారని, ఇకపై దాన్ని ఒడియా మాధ్యమంలో కూడా నిర్వహించాలని ఎపి ఒడియా టీచర్స్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు అపోటా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ జూలై ఉత్తరాంధ్ర ఒడియా డి.ఐ.దుర్గాప్రసాద్ చౌదరి, రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి.దేవానందరెడ్డిని శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒడియా మాధ్యమంలో పరీక్ష నిర్వహించక పోవడంతో బడుగు, బలహీన తరగతులకు చెందిన విద్యార్థులు అవకాశాలు కోల్పోతున్నారన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పరీక్ష ఒడియా మాధ్యమంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

సముదాయాలను వినియోగించుకోవాలి

టెక్కలి : ఉపాధ్యాయుల్లోని నైపుణ్యతను వెలికితీసే క్రమంలో భాగంగా ఉపాధ్యాయుల్లో మరింత మెలకువలు అవసరమని ఎంఇఒ దల్లి తులసీరావు రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం పాఠశాలల సముదాయాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్జెక్టుల వారీగా నిర్వహించే సముదాయాల్లో భాగంగా ఉపాధ్యాయులు వినియోగించుకుని నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో ఉవినియోగించు కోవాలన్నారు. ఇందులో భాగంగా టెక్కలిలో తెలుగు, జీవశాస్త్రం, హిందీ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. దాసుపురం చిన్నారావు, షణ్ముఖరావు పాల్గొనారు.

విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం

టెక్కలి : తెలుగు భాషోపాధ్యాయులుగా వివిధ పాఠశాలల్లో విధులు నిర్వర్తించిన విశ్రాంత ఉపాధ్యాయులు ఎన్.తాతయ్య, పి.లక్ష్మీకాంతమ్‌లకు టెక్కలి, నందిగా మండల కేంద్రాల్లో శనివారం సన్మానించారు. ఎంఇఒ చల్లి తులసీరావురెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఉన్నంత విలువ మరేకీ లేదన్నారు. బగాది శేషగిరి పాల్గొన్నారు.

ఆర్థికసాయాన్ని అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని బుడుమూరుకు చెందిన రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కింతలి రమేష్ బాబు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ శనివారం రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ ప్రతినిధి పెదనాయిని చిట్టిబాబు, ఎంపిటిసి బొడ్డ రవిబాబు, నల్లి ఆదినారాయణ, సత్యనారాయణ, అప్పన్న, గోపాలరావు తదితరులున్నారు.

మట్టి వినాయకుడినే పూజిద్దాం

రణస్థలం రూరల్: వినాయక చవితికి మట్టి వినాయకుడి పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఒక ప్రకటన తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ అంటే దాదాపు అది విష పదార్థంతోనే సమానమన్నారు. అలాగే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కారణంగా వాతావరణ కాలుష్యం పెరుగుతుందన్నారు. వివిధ రకాల రసాయనాలు విగ్రహాలను చెరువులు, కుంటల్లో వేయడంతో అవి కరిగేందుకు నెలల తరబడి సమయం పడుతుందని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిళ్లుతోంది.

అవగాహన కల్పిస్తున్న రైతులు

గొట్టిపల్లిలో 'పొలంబడి'

ప్రజాశక్తి- కొత్తూరు

విషపూరిత పురుగు మందులు పిచికారీ చేసే సమయంలో చేతులకు గ్లౌజులు, కాళ్లకు షూ, ముఖానికి మాస్కు ధరించాలని మండల ఎఒ స్వర్ణలత, వెలుగు ప్రతినిధి నాగేశ్వరరావు, డివిజనల్ ఎంటి సూర్య నారాయణ అన్నారు. మండలంలోని గొట్టిపల్లిలో రైతు పొలంలో శనివారం పొలంబడి నిర్వహించారు. వెలుగు ఎన్‌జిఒ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ హరిష పొలంబడి వివరించారు. పొలం గట్లపై కంది, జొన్న, మొక్కజొన్న, బంతి పూల మొక్కలు వేయాలన్నారు. చిన్న పళ్ల జాతి మొక్కలు, ఆకుకూరలు వంటివి వేసు కోవాలన్నారు. కార్యక్రమంలో ఎఎలు నవీన్, దినకర్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

బాలామృతాన్ని పంపిణీ చేస్తున్న నాయకులు

బాలామృతం పంపిణీ

ఇచ్ఛాపురం : పట్టణంలో 15, 17 వార్డుల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో బాలామృతాన్ని కౌన్సిలర్ల ప్రతినిధులు శనివారం పంపిణీ చేశారు. గర్భిణులకు, బాలింతలకు అందించే పౌష్టికాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో పిలక విజయ్, టెంక లోకేష్, నందిగాం సరస్వతి, జన్నెల సంతోష్, జిలానీ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అక్కవలస ఎస్‌ఎంసి చైర్‌పర్సన్‌గా లావణ్య

ప్రజాశక్తి - ఆమదాలవలస

మండలంలో గత వారంలో జరిగిన ఎన్నికల్లో కోరం లేక వాయిదా పడ్డ నాలుగు ప్రాథమిక పాఠశాలలకు శనివారం జరిపిన ఎన్నికల్లో ఎఫ్‌ఎంసి చైర్మన్లను విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అక్కివలస మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు చైర్మన్‌గా కర్రి లావణ్య, వైస్ చైర్మన్‌గా రావాడ గన్నెమ్మ, వంజంగి ప్రాథమిక పాఠశాలకు చైర్మెన్‌గా ఎం.శ్రావణి, వైస్ చైర్మెన్‌గా వై.అనూష, బొబ్బిలిపేట ప్రాథమిక పాఠశాలకు చైర్మెన్‌గా ముగడ లక్ష్మీ, వైస్ చైర్మెన్‌గా బూర్లె రామకృష్ణ, సంత కొత్తవలస ప్రాథమిక పాఠశాలకు చైర్మెన్‌గా చింతాడ కవిత, వైస్ చైర్మెన్‌గా పట్నాన జనార్దన్‌రావులు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలతో మండలం మున్సిపాలిటీలోని 99 పాఠశాలకు ఎన్నికలు పూర్తయినట్లేనని మండల విద్యాశాఖ అధికారి జి.రాజేంద్రప్రసాద్ తెలిపారు.

ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లతో సర్పంచ్ రమణ

కమిటీ సభ్యులతో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పూర్ణారావు

మళ్లీ వాయిదా పడిన ఎస్‌ఎంసి ఎన్నికలు

సరుబుజ్జిలి: మండలంలో శనివారం జరగాల్సిన ఎస్‌ఎంసి ఎన్నికలు ఆరు పాఠశాలలకు రెండు పాఠశాలల్లోనే జరిగాయి. మిగతా నాలుగు పాఠశాలల్లో కోరం లేక వాయిదా పడ్డాయి. గతవారం కొండవలస, పురుషోత్తపురం జెడ్‌పి హైస్కూల్ పురుషోత్తపురం, ప్రాథమిక పాఠశాల, ఫకీర్ సాహెబ్ పేట, ఇసకల పాలెం, పెద్ద సవళాపురం గ్రామాల్లో జరగాల్సిన ఎన్నికలు కోరం లేక వాయిదా వేశారు. శనివారం జరిగిన ఎన్నికల్లో పురుషోత్తపురం, కొండవలస ప్రాథమిక పాఠశాలల్లో మాత్రమే ఎన్నికలు పూర్తయ్యాయి. మిగిలిన పాఠశాలల్లో కోరం లేక వాయిదా వేశామని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరల ఎన్నికల తేదీని ప్రకటిస్తామని మండల విద్యాశాఖ అధికారి డి. బాలరాజు తెలిపారు.

కొనసాగుతున్న 'చింతామణి' సేవలు

ప్రజాశక్తి- కవిటి

ఆర్థిక సమస్యలతో ప్రతిభ కలిగిన విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో హైదరాబాద్‌కు చెందిన ఇందిరాదేవి, మణిబాబు ఆర్థిక సాయంతో మండలంలోని చింతామణి ట్రస్టు అందిస్తున్న సేవలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా కవిటికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పొల్లాయి జస్వంత్ ఇంజినీరింగ్ విద్యకు ట్రస్టు అండగా నిలిచింది. చదువులో చురుకుగా ఉండే జస్వంత్ తండ్రి ఏడేళ్ల క్రితం ప్రమాదంలో మృతి చెందారు. దీంతో మూడేళ్లుగా జస్వంత్ చదువు బాధ్యతలు చింతామణి ట్రస్ట్ వహిస్తోంది. అందులో భాగంగా ఇంజినీరింగ్ మొదటి ఏడాది ఫీజుల నిమిత్తం చింతామణి ట్రస్టు విద్యార్థి తల్లి హేమలతకు శనివారం రూ.50 వేలు అందించింది. కార్యక్రమంలో పాండవ చంద్రశేఖర్, బెందాళం రమేష్, ఆరింగి మధు, బి.వెంకటేశ్వరరావు, పి.ఉమ, భావనరవి, పి.నారాయణ, జల్లు శేషు, ఎన్.సత్య, కె.శ్రీను పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న ట్రస్టు సభ్యులు

ఆర్థిక మోసాలపై అప్రమత్తం

అవగాహన కల్పిస్తున్న హరనాథ్

ప్రజాశక్తి- కొత్తూరు

ప్రయివేటు సంస్థల ఆర్థిక మోసాలకు బలికావద్దని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్ మేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ ఎ.హరినాథ్ అన్నారు. మండలంలోని ఇరపాడులో ఉన్న రైతు సేవా కేంద్రం వద్ద బ్యాంకింగ్, సామాజిక భద్రతా పథకాలు, డిజిటల్ బ్యాంకింగ్, ప్రయివేట్ ఆర్థిక సంస్థల మోసాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, రిజర్వ్ బ్యాంకు అంబుడ్స్ మన్ తదితర అంశాలపై శనివారం అవగాహన కల్పించారు. బ్యాంకు ఖాతాలు తెరవడం, ఇకెవైసి, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి పలు రకాల బ్యాంకు పథకాలు, వాటి విధివిధానాలు, అర్హతలు, ప్రయోజనాలు గురించి ఆయన వివరించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన జ్యోతి యోజన తదితర బ్యాంకు సంబంధిత ఇన్స్యూరెన్స్‌లపై వివరించారు. కార్యక్రమంలో హిరమండలం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు పి.వెంకటేశ్వరరావు, డి.గోపి, పి.హేమలత, సచివాలయ గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.కుసుమ, ఇరపాడు గ్రామైఖ్య సంఘ సహాయకులు బి.బెనర్జీ పాల్గొన్నారు.

భారీ వాహనాలతో తప్పని అవస్థలు

ప్రజాశక్తి- బూర్జ

అనునిత్యం భారీ వాహనాల రాకపోకలతో మండల ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. శ్రీకాకుళం నుంచి పాలకొండ మీదుగా ఒడిశాకు వెళ్లి వచ్చే భారీ వాహనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, శ్రీకాకుళం - పాలకొండ ప్రధాన రహదారిపై భారీ వాహనాలు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వాహన దారులతో పాటు ప్రజలు వాపోతున్నారు. భారీ వాహనాలతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అధికారులు చర్యలు చేపట్టి భారీ వాహనాల రాకపోకలను అరికట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రధాన రహదారిపై వెళ్తున్న భారీ వాహనాలు

ఎమ్మెల్యే అశోక్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి- కవిటి

నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే బెందాలం అశోక్ తెలిపారు. మండలం వింధ్యగిరి, దూగానపుట్టుగలో శనివారం ఎమ్మెల్యే అశోక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనపై చూపిస్తున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. అందరి సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు, టిడిపి నాయకులు మణిచంద్ర ప్రకాష్, బెందాలం రమేష్, సీపాన వెంకటరమణ, పొందల కృష్ణారావు, కొర్రాయి వాసు దేవరావు, హరి బెహరా, సంతోష్ పట్నాయక్, బాసుదేవ్ రౌలో, రంగా రౌలో, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఐక్యతను దెబ్బతీసేందుకు కేంద్రం కుట్ర

శ్రీకాకుళం: షెడ్యూల్ తరగతులను, తెగలను విభజించే అధికారం సుప్రీం కోర్టుకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని దళిత ఐక్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు బెంజిమెన్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యాన ఆదివారంపేట నుంచి ఏడు రోడ్ల కూడలి మీదుగా సూర్య మహల్ నుంచి రైతుబజారు కూడలి వరకూ శనివారం ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి ఆదివారం పేట జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం అంబేద్కర్ భవనంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ విభజన వల్ల దళితులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టిల వర్గీకరణ, క్రీమీలేయర్ విధానాలపై చర్చించాలన్నారు. రాజ్యాంగంలో 341 ఆర్టికల్ ప్రకారం పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదం లేకుండా ఎస్‌సి వర్గీకరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎన్.భరత్ భూషణ్‌రాజు, ఎస్‌సి, ఎస్‌టి టీచర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతల దుర్గారావు, డాక్టర్ అంబేద్కర్, డాక్టర్ గంజి ఎజ్రా, బి.మురళీకృష్ణ, బోనెల అప్పారావు, అంపోలు ప్రతాప్ పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న వెంకటరమణ

ప్రతిభకు ప్రోత్సాహం

ప్రజాశక్తి- కవిటి

చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మనం అందించేది చిరు ప్రోత్సాహమైనా అది వారికి ఎనలేని నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందని విశ్రాంత వృక్షశాస్త్రం అధ్యాపకుడు ప్రగడ వెంకటరమణ అన్నారు. కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2024లో మొదటి ఆరు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు శనివారం రూ.పది వేలు నగదు బహుమతులు అందజేశారు. తన తల్లి ప్రగడ బుచ్చమ్మ పేరున వెంకటరమణ కొన్నేళ్లుగా పాఠశాల విద్యార్థులతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెందాళం మల్లేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ టి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.